# వినియోగదారులకు సూచనలు

భారత విద్యుత్ చట్టం 2003 లోని సెక్షన్ 42, 43 మరియు జి.టి.సి.ఎస్. నిబంధనలకు లోబడి మరియు అందరికీ విద్యుత్ (పవర్ ఫర్ ఆల్) పథకం ప్రకారం తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో గల గృహ, వాణిజ్య అవసరాలకు విద్యుత్ అందించుటకై ప్రస్తుతం అమలులో ఉన్న కొత్త సర్వీసు దరఖాస్తు విధానాన్ని ఈ క్రింది విధముగా సులభతరము చేయడమైనది.

కొత్త సర్వీసు కొరకు దరఖాస్తు నమోదు చేయడం లో పాటించవలసిన సాధారణ సూచనలు:

## 1. నమోదు సమయం లో కావలసిన పత్రములు:

**A) కొత్త సర్వీసులు: ఎల్.టి. మరియు హెచ్.టి.**

i) పూర్తి చేసిన మరియు సంతకం చేసిన దరఖాస్తుతో పాటు మొబైల్ నెంబర్ మరియు ఆధార్ నెంబర్ పొందుపరచిన పత్రము.

ii)

a) హక్కుదారు రుజువు పత్రము (1. అమ్మకపు పత్రం (సేల్ డీడ్), 2. కేటాయింపు అధికారిక ధ్రువీకరణ పత్రం (అల్లాట్మెంట్), 3. పురపాలక శాఖ పన్ను రసీదు వీటిలో ఏదో ఒకటి)

(లేదా)

b) కంపెనీ పేరు మీద ఇండెమ్నిటి బాండ్ (రూ.100 /- గల నాన్ జ్యూడిషియల్ స్టాంప్ పేపర్ లేదా ప్రత్యేకంగా అతికించిన రూ.100 /- స్టాంప్ పేపర్) ను ఆ ఆస్తి యొక్క యజమాని తీసుకొని ఇందు మూలముగా కంపెనీ కి ధరఖాస్తుదారుని వలన నష్టం సంభవించినను, దానిని భర్తీ చేయురరని , మరియు ఇచ్చిన సర్వీస్ ను తొలగించడానికి తన సమ్మతిని తెలియజేస్తూ సంతకము చేసి ఇవ్వవలెను.

iii) ఫోటో గుర్తింపు కార్డు (1. రేషన్ కార్డు, 2. ఓటర్ గుర్తింపు కార్డు, 3. పాన్ కార్డు, 4. ఆధార్ కార్డు, 5. పాసుపోర్టు లేక 6. డ్రైవింగ్ లైసెన్స్ వీటిలో ఏదో ఒకటి)

iv) అన్ని ఎల్.టి. సర్వీసులకు వైరింగ్ ధ్రువీకరణ పత్రము ఇవ్వవలెను.

**B) పరిశ్రమల సర్వీసు కొరకు (ఎల్.టి. మరియు హెచ్.టి.):** పైన తెలుపబడిన (A) సూచిక ప్రకారం మరియు

v) ఈ సర్వీసులు 'డిస్ట్రిక్ట్ సింగల్ విండో" విధానం ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకొనవలెను.

**C) ఉమ్మడి గృహాలు, భవన సముదాయములు మరియు లే అవుట్లు:** పైన తెలుపబడిన (A) సూచిక ప్రకారం మరియు

vi) సంబంధిత శాఖ యొక్క అధికారిక నిర్దేశిత ధ్రువీకరణ పత్రము (ప్రొసీడింగ్స్) మరియు అధికారిక ప్రణాళిక (ప్లాన్) ధ్రువీకరణ పత్రము

**D) అన్ని ఇతర వినియోగదారుల సేవల కొరకు కావలసిన పత్రములు:**

vii) పూర్తి చేసిన మరియు సంతకం చేసిన దరఖాస్తుతో పాటు మొబైల్ నెంబర్ మరియు ఆధార్ నెంబర్ పొందుపరచబడి సంతకం చేసిన అంగీకార పత్రము.

viii) కరెంటు బిల్లు కాపీ ప్రస్తుత నెల బిల్లే కానవసరం లేదు. కరెంటు బిల్ కాపీ తేనందువల్ల దరఖాస్తు తిరస్కిరంచబడదు. కరెంటు బిల్ కాపీ కేవలం సర్వీస్ నెంబర్ సరిచూసుకొనుటకు మాత్రమే ఉపయోగించబడును.

ix) సర్వీసుల యొక్క చిరునామా మార్పు మరియు శాశ్వత తొలగింపు విషయములో ఎవరు పేరు మీద సర్వీస్ ఇచ్చియున్నారో వారే స్వయంగా హాజరుకావలెను.

x)

## 2. సరఫరా జారీ చేయు సమయములో కావలసిన పత్రములు:

xi) అన్ని హెచ్.టి.పరిశ్రమలు మరియు భవన సముదాయముల సర్వీసుల కొరకు C.E.I.G. ధ్రువీకరించిన పత్రము ఉండవలెను.